## ప్రజల దాహార్తినీ తీర్చేందుకు మజ్జిగ, చలివేంద్రశీ ఏర్పాటు

### ప్రజల దాహార్తినీ తీరుస్తున్న చిలుకూరు మణి కలెక్షన్.

### వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం



వనపర్తి బ్యూరో మార్చి 26 (వార్త నిర్భయం) వనపర్తి పట్టణానికి చెందిన చిలుకూరు మణి కలెక్షన్ ఆధ్వర్యంలో మజ్జిగ, లస్సి,చలివేంద్రశీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వనపర్తి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న చిలుకూరు మణి కలెక్షన్ నిర్వాహకులు గట్టు శశి ఏర్పాటు చేసిన మజ్జిగ, లస్సి,చలివేంద్ర కేంద్రాలను మాజి కౌన్సిలర్. లక్ష్మి నారాయణ, జిఆర్ బ్రదర్స్ ప్రారంభించారు. అనంతరం పాదచారులు, కార్మికులు, వాహనదారులకు మజ్జిగ, లస్సి పంపిణీ చేసి వారి దాహార్తిని తీర్చారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చల్లటి మంచినీరు, మజ్జిగ వంటి శీతల పానీయాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా రహదారులపై ప్రయాణించే పాదచారులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, రోజువారీ పనుల కోసం బయట తిరిగే కార్మికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు.ప్రతి ఏడాది చలివేద్రం చిలుకూరు మణి కలెక్షన్ నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, యుగేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీసీ బిడ్డకు న్యాయం

### - గోగికార్ శివకుమార్ ఆధ్వర్యంలో గోపి స్కూల్ నుండి

### మూడు లక్షల ఆర్థిక సహాయం..





హైదరాబాద్ బ్యూరో, మార్చి 26 (వార్త నిర్భయం)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని వాసవి నగర్ కాలనీలో ఉన్న గోపి స్కూల్లో 9వ తరగతి చదువుతున్న మన బీసీ బిడ్డ సూరజ్ కుమార్ (14) స్కూల్ యాజమాన్యం చేసిన నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన ఘటన చాలా బాధాకరం.ఈ ఘటనపై వెంటనే స్పందించి,నా ఆధ్వర్యంలో గోపి స్కూల్ ముందు ధర్నా నిర్వహించాము.ఆ ధర్నా ఫలితంగా స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు అయ్యేలా చర్యలు తీసుకున్నాను .అంతేకా కుండా బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకుకే లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందేలా కూడా నేను ముందుండి సహాయం చేశాను.ప్రజల సమస్యలు, ముఖ్యంగా బలహీన వర్గాల పిల్లలకు అన్యాయం జరిగితే నేను ఎప్పుడూ ముందుండి పోరాడుతాను.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు నా మద్దతు ఎప్పటికీ ఉంటుంది.బీసీ బిడ్డకు న్యాయం జరిగింది ఇది ప్రజల ఐక్యతతో సాధ్యమైంది.గోగికార్ శివకుమార్ టిఆర్ఎస్ నాయకుడు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా కేసు నమోదు.



రేవల్లి మార్చి 26 (వార్త నిర్భయం)

నాగర్ కర్నూల్‌కు చెందిన కాశీమ్ (తండ్రి యూసుఫ్) అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పోలీసులకు చిక్కాడు. నిన్న రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండా నాగపూర్ నుండి ఇసుకను తన డ్రైవర్ భాస్కర్ ద్వారా ట్రాక్టర్‌లో నాగర్ కర్నూల్‌కు తరలిస్తుండగా రేవల్లి పోలీసుల తనిఖీల్లో పట్టుబడింది.పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎస్ఐ రజిత కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించిన బండరాయిపాకుల విద్యార్థులు.



రేవల్లి మార్చి 26 (వార్త నిర్భయం) ;వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని బండ రాయిపాకుల గ్రామ పాఠశాల విద్యార్థులు స్వాతిప్రియ, ధరణి గురుకుల పాఠశాలలకు ఎంపిక. స్వాతిప్రియ గోపాల్ పేట మండలం బుద్దారం గండి సాంఘీక సంక్షేమ పాఠశాలకు, ధరణి పెద్దమందడి మండలం సాంఘీక సంక్షేమ పాఠశాలకు ఎంపిక. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## ఘనంగా శ్రీ వీరభద్ర స్వామి,భద్రకాళి అమ్మవారి కళ్యాణోత్సవం.



నాగర్ కర్నూల్ బ్యూరో మార్చి 26 (వార్త నిర్భయం) బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీ వీరభద్రేశ్వర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించినట్లు శనేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి తెలిపారు.కూచుకుళ్ళ వంశీయులు విక్రమ్ రెడ్డి దంపతులు,శేఖర్ దంపతులు, సందీప్,శ్రావ్య దంపతులు శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్ల కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీ వీరభద్ర స్వామి వారికి పంచామృత విశేష ధృవ్యాలతో అభిషేక కార్యక్రమం బుధవారం ప్రదోషకాలంలో నిర్వహించి అనంతరం స్వామివారి కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికీ వేదా ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుణమ్మ, ఉప సర్పంచ్ నాగరాజు, గ్రామస్తులు నందకిషోర్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వ మఠం ఉమామహేశ్వర్, శాంతయ్య,మల్లికార్జున్, శివ సాయి సృజన్,మణి శంకర్, గోపాల్ రెడ్డి, ప్రభాకర చారి, శ్రీరాములు, శ్రీకాంత్ గ్రామస్తులు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మెగా రెడ్డి కనుసైగల్లో ఖాకీలా.?

### పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు.

### ఆడపిల్లకు అన్యాయం.

### అడిగితే అక్రమ కేసులా..

### ప్రశ్నించే గొంతుకులపై ఎం.ఎల్.ఏ భారీ కుట్ర.



వనపర్తి బ్యూరో మార్చి 26 (వార్త నిర్భయం) అక్రమ అరెస్టులకు నిరసనగా వేలాదిమంది పోలీసు స్టేషన్ ముట్టడి.బేషరతుగా నాయకులను విడుదల చేయాలని గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ డిమాండ్పోలీసుల తీరుపై సర్వత్రా నిరస నరాజకీయ, విద్యార్థి,మహిళా,ప్రజా సంఘాల మద్దతు. సోమవారం అక్షర స్కూల్ లో మైనారిటీ బాలికపై జరిగిన అత్యాచారాన్ని ప్రశ్నించడానికి వెళ్ళిన నాయకులు నందిమల్ల. అశోక్, చీర్ల.చందర్,మెకానిక్.శ్రీను మరో 6మందిపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముందు మెరుపు ధర్నా నిర్వహించారు.బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో అక్రమంగా అరెస్టు చేసిన నాయకుల్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని యాజమాన్యాన్ని కాపాడాలని ఎం.ఎల్.ఏ చేసిన భారీ కుట్రలో బాగంగా నాయకులను అరెస్ట్ చేశారని వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశార ు.ప్రభుత్వపరంగా బాధిత బాలికకు,కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ గౌడ్, పెద్దిరాజు, కాగితాల లక్ష్మీ నారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్సు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, ధర్మ నాయక్, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్య వంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము,సి.పి.ఎం నాయకులు పరమేశ్వరా చారి ,సి.పి. ఐ నాయకులు గోపాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# దిశ చట్టం జాడ ఎక్కడ.?

### వనపర్తి ఒక ప్రైవేట్ స్కూల్లో మూడవ తరగతి విద్యార్థినిపై అఘాయిత్యం.

### చేసిన వాడిని పట్టుకుని శిక్షించండి.

### అక్షర స్కూల్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోండి.

### అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్.



వనపర్తి బ్యూరో మార్చి 26 (వార్తా నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రాలలో అక్షర స్కూల్ మూడవ తరగతి విద్యార్థినిపై అఘాయిత్యం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన అఖిలపక్ష అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని మూడవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అఘాయిత్యం. చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు రాష్ట్రంలో అమలవుతున్న దిశా చట్టం జాడ కనబడటం లేదని తక్షణమే అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ పై పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దిశా పై అఘాయిత్యం చేసి చంపిన వాళ్లను చంపినట్లే చిన్నపిల్లలను అఘాయిత్యం చేస్తే అదే చట్టం ఉపయోగించాలి. చిన్నపిల్లపై అఘయిత్యం చేస్తే, దాన్ని మరుగునపరచాలని చూసిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని, అది దాచి పెట్టడానికి మూడు రోజులుగా ప్రయత్నం చేసిన స్కూలు యజమాన్యం పై కేసులు పెట్టాలని, వాడు అగ్రవర్ణాలకు సంబంధించిన వాడు కాబట్టి పైనుండి వత్తిళ్లు వస్తున్నాయని, వాటికి లొంగితే వనపర్తి లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమవుతారని, అరెస్టు చేసింది మైనార్టీలను, బీసీలను......తప్పు చేసిన అగ్రవర్ణాల స్కూలు కాబట్టి వారిని కాకుండా బాధితులపై, వారి వెంట వచ్చిన వారిపై కేసు పెట్టడం సరికాదని, ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎవరికైనా కోపాలు వస్తాయని వనపర్తి లో ఉన్నది మనుషులేనని దాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాము. దాంట్లో తప్పొప్పులు విచారించిన తర్వాతనే చర్యలు తీసుకోవాలి.... తప్పు పై నుండి వచ్చిన ఒత్తిడిలకు లొంగకూడదని, వ్యక్తిగత కక్షలతో కొందరిపై అక్రమ కేసులు పెట్టడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నామని వెంటనే జిల్లా కలెక్టర్ గారు ఎస్పీ గారు కల్పించుకొని అరెస్టు చేసిన వారిని వదిలి పెట్టాలని నిందితులను పట్టుకొని శిక్షించాలని... ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాము. వెంటనే అరెస్టు చేసిన వారిని వదిలిపెట్టాలని డిమాండ్ చేస్తున్నాము.

# ఆమె' కలలకు రెక్కలిద్దాం !

**సుచిత్ర మొగిలి 84668 27166.**



హైదరాబాద్ మార్చి 26 (వార్త నిర్భయం) చిన్నప్పటి నుంచే అబ్బాయిలకు స్త్రీని గౌరవించే సంస్కారం నేర్పాలి. రక్షణ పేరుతోఆడపిల్లలకు ఆంక్షలు విధించకూడదు. వారిని ధైర్యవంతులుగా తీర్చిది ద్దాలి. మహిళా దినోత్సవం సందర్భంగా మనం ఈ ప్రతిజ్ఞ చేద్దాం. వారు పడిపోతు న్నప్పుడు చేయూతనిద్దాం. నేటి మహిళ కేవలం భూమిపైనే కాదు, ఆకాశంలో కూడా సత్తా చాటుతున్నది. గృహిణి నుంచి వ్యోమగామి వరకు అన్ని రంగాల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్నది. అంతరిక్ష రహస్యాలను ఆమె ఛేదిస్తోంది. వంటింటి గడప దాటడమే సాహసమని భావించిన రోజులు అప్పట్లో ఉండేవి. ఇప్పు డు మహిళలు దేశ సరిహద్దులను కాపాడుతున్నారు. కార్పొరేట్ సంస్థలను శాసించే అధినేతలుగా ఎదుగుతున్నారు. వారి ప్రయాణం అత్యంత స్ఫూర్తిదాయకం. గత కొన్నేళ్లుగా మహిళా సాధికారత విషయంలో ఎన్నో మార్పులు వచ్చాయి. సైన్స్, టెక్నాలజీ, క్రీడలు, రాజకీయాలలో కూడా ఆమె తన ముద్ర వేస్తోంది. లింగ సమానత్వం అనేది ఇప్పుడు ఒక ఆవశ్యకతగా మారింది. అంతటి శక్తి ఉన్న మహిళల సేవలను, కృషిని కొనియాడేందుకే యేటా మార్చి 8వ తేదీన ప్రపంచమంతా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటుంది.ఇది మహిళల హక్కుల కోసం జరిగిన పోరాటానికి గుర్తు. 1908లో అమెరికాలో మహిళా కార్మికులు తమ హ క్కుల కోసం ఉద్యమించారు. సమాన వేత నం, పని సమయం తగ్గింపు వారి ప్రధాన డిమాండ్లు. ఆ ఉద్యమం మహిళా దినోత్సవానికి పునాది వేసింది. నేడు మహిళా సాధికారత ఒక సామాజిక చైతన్య ప్రవాహంగా మారింది. శతాబ్దాల కట్టుబాట్ల సంకె ళ్లను ఆమె తెంచుకుంది. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించుకుంది.

### వారి గౌరవాన్ని కాపాడాలి

మహిళా దినోత్సవం కేవలం ఒక రోజుకు పరిమితం కాకూడదు. ఆమె త్యాగాలను ప్రతి నిత్యం గుర్తు చేసుకోవాలి. మహిళ గొప్పతనాన్ని గుర్తించాలి. ఆమె గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. కృతజ్ఞత లేని జీవితం విలువలేనిది. మహిళల కష్టాన్ని గుర్తించని సమాజం అభివృద్ధి చెందదు. ఆమెను గౌరవించడం మన కర్తవ్యం. ఆమె ను ప్రోత్సహించడం మన బాధ్యత. భారతీయ సంస్కృతిలో స్త్రీని శక్తి స్వరూపిణిగా పూజిస్తారు. ఆ పూజ గర్భగుడికే పరిమితం కాకూడదు. పొలంలో చెమట చిందించే కూలీలో ఆమె ఉన్నారు. దేశ సరిహద్దుల్లో గస్తీ కాసే వాళ్లలో సైనికురాళ్లు ఉన్నారు.రో బోటిక్స్ పరిశోధన చేసే శాస్త్రవేత్తల్లో మహిళలు న్నారు. ఆటో నడిపి కుటుంబాన్ని పోషిం చే ఇల్లాలిలో ఆమె కృషి ఉంది. దేశ జీడీపీలో మహిళల శ్రమ వెలకట్టలేనిది. సమా జం మహిళకు ఇచ్చే గౌరవం మాటల్లో ఎక్కువగా ఉంటోంది. ఆచరణలో అది చాలా త క్కువ. పెదవులపై గౌరవం కనిపిస్తోంది. చేత ల్లో నిర్లక్ష్యం కనిపిస్తోంది. అమ్మాయి పుట్టినప్పుడు కొందరు ఆందోళన చెందుతారు. కానీ అదే అమ్మాయి ఎదిగి కుటుంబానికి ఆధారం అవుతుంది. అప్పుడు ఆమె విలువ అందరికీ తెలుస్తుంది. చెట్టు ఉన్నప్పుడు నీడ విలువ తెలియదు.కోసిన తర్వాత అందరికీ దాని విలువ తెలుస్తుంది. మహిళ తన జీవితాన్ని ఇతరుల కోసం అంకితం చేస్తుంది. చిన్నప్పుడు తల్లిదండ్రుల కోసం జీవిస్తుంది. పెళ్లి అయిన తర్వాత భర్త కోసం జీవిస్తుంది. పిల్లలు పుట్టిన తర్వాత వారి కోసం బతుకుతుంది. చివరకు తన కోసం జీవించడానికి ఆమెకు సమయం ఉండదు. దీపం తన కోసం కాదు, ఇతరుల కోసం వెలుగుతుంది. మహిళ జీవితం కూడా అలాగే ఉంటుంది.

### ఇంటిపనిలో పురుషుల భాగస్వామ్యం పెరగాలి

మహిళ తన కలలను మౌనంగా త్యాగం చేస్తుంది. తన ఆశలను హృదయంలో దా చుకుంటుంది. ఇతరుల సంతో షంలో తన సంతోషాన్ని వెతుక్కుంటుంది. ఇదే మహిళ గొప్పతనం. ప్రతిఫలంగా ఆమె ప్రేమ, గౌరవం కోరుతుంది. మహిళను బలహీనురాలిగా చూడకూడదు. ఆమెను ఒక శక్తిగా చూడాలి. ఆమె ఒక జీవాన్ని సృష్టించగలదు. ఒక కుటుంబాన్ని నిర్మించగలదు. ఒక సమాజాన్ని మార్చగలదు. తల్లిగా ప్రేమను ఇస్తుంది.భార్యగా తోడుగా ఉంటుంది. చెల్లిగా అనురాగాన్ని పంచేది ఆమె. కూతురిగా ఆనందాన్ని ఇస్తుంది. ఆడది ఉన్న ఇల్లు ఆనందం ఉన్న ఇల్లు. ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక తల్లి ఉంటుంది. తల్లి బిడ్డకు జీవితం ఎలా గడపాలో నేర్పుతుంది. విత్తనం చిన్నదైనా చెట్టు పెద్దదవుతుంది. తల్లి ఇచ్చిన చిన్న విలువలు జీవితంలో గొప్ప విజయాలకు దారి తీస్తాయి. తాజాగా దేశీయ గణాంకాల ప్రకారం మహిళా అక్షరాస్యత పెరుగుతోంది.ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం మెరుగుపడుతున్నది. కానీ, కేవలం నంబర్ల పెరుగుదల సా ధికారత కాదు. నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ ఆమెకు ఉండాలి. పెళ్లి, చదువు, కెరీర్ ఏదైనా నిర్ణయం ఆమెదే కావాలి. సమాజం కేవలం సలహాదారుగా ఉండాలి. శాసనకర్తగా మారకూడదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం అందడం లేదు. ఇల్లు కూడా మహిళలకు సురక్షితమైన ప్రదేశం అని చెప్పలే ము. డిజిటల్ యుగంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వేధింపులు పెరిగిపోతున్నాయి. ఆఫీసులో రాణిస్తూనే, ఇంట్లో బాధ్యతలు నెరవేర్చడంలో ఆమె ఒత్తిడికి లోనవుతున్నది.ఇంటి పనిలో పురుషుల భాగస్వామ్యం పెరగాలి. సమానత్వం అనేది ఇంటి నుంచే మొదలవ్వాలి. ఆమె కలలను నిజం చేసుకునే క్రమం లో అందరూ అండగా నిలవాలి. స్త్రీ శక్తికి అడ్డుకట్ట వేయకూడదు. ఆకాశమంత అవకాశాలను కల్పిద్దాం.మహిళా సాధికారత సాధించిన రోజే నిజమైన వికాసం సాధ్యం. చట్టాలు చేస్తే సరిపోదు. సామాజిక దృక్ప థం మారాలి. చిన్నప్పటి నుంచే అబ్బాయిలకు స్త్రీని గౌరవించే సంస్కారం నేర్పాలి. రక్షణ పేరుతోఆడపిల్లలకు ఆంక్షలు విధించకూడదు. వారిని ధైర్యవం తులుగా తీర్చిది ద్దాలి. మహిళా దినోత్సవం సందర్భంగా మనం ఒక ప్రతిజ్ఞ చేద్దాం. వారు పడిపోతు న్నప్పుడు చేయూతనిద్దాం. వారి కలలకు రెక్కలొచ్చేలా సహకరిద్దాం.

# అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**బొల్లారంలో..ఐటిసి పరిశ్రమ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్లు, బల్దియాకు ఆటోల పంపిణీ..**







సంగారెడ్డి జిల్లా బ్యూరో మార్చ్ 26బొల్లారం (వార్త నిర్భయం) పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (జూ=) నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం అమీన్పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో ఐటీసీ పరిశ్రమ సౌజన్యంతో పాఠశాలలకు కంప్యూటర్లు, బల్దియా పారిశుధ్యం కోసం ఆటోల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రి చక్ర సైకిళ్లను లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ తన సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి, బొల్లారం డివిజన్ పరిధిలో పారిశుధ్యం పెంపొందించేందుకు సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని.. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఐటీసీ సంస్థ ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహా గర్జనను విజయవంతం చేద్దాం..





వనపర్తి బ్యూరో మార్చ్ 26 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రంలోని గురువారం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈనెల 29న హైదరాబాదులో నిర్వహించే మహా గర్జన సభ పోస్టర్లు పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్లో విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ సభకు జిల్లాలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.ఇందులో జేఏసీ జిల్లా అధ్యక్షులు భరతు ఉపాధ్యక్షులు మహేందర్ శివ నా గోవిందు రవి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

# ఆధార్ ఉన్నవారందరికీ భారీ గుడ్ న్యూస్..

# కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఇకపై..




ఆధార్ కార్డు ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. ఆధార్‌ను ప్రజలు సులవుగా ఉపయోగించుకునే విధంగా ఇటీవల యూఐడీఏఐ అనేక కొత్త మార్పులకు శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగా డిజిటల్‌గా ఆధార్‌ను ఉపయోగించుకునే వెసులుబాట కల్పిస్తోంది. ఈ మేరకు తాజాగా మరో రూల్ తీసుకొచ్చింది. ఆధార్ కార్డు అనేది దేశంలో నివసించే ప్రతీవ్యక్తికి అవవసమైన ముఖ్యమైన డాక్యుమెంట్. ఇది లేనేది ఎలాంటి ప్రభుత్వ, ప్రైవేట్ సర్వీసులు పొందలేరు. ప్రభుత్వ పథకాలు పొందటం దగ్గర నుంచి సిమ్ కార్డు పొందటం వరకు ప్రతీ పనికి ఈ కార్డు అవసరమే. ఎప్పుడు అవసరం పడుతుందో తెలియకపోవడం వల్ల ఆధార్ ఎప్పుడూ మన వెంటే ఉంచుకోవాల్సి ఉంటుంది. అయితే ఇటీవల యూఐడీఏఐ అనేక కొత్త రూల్స్‌ను తీసుకొస్తుంది. కార్డుదారులకు ఉపయోగపడేలా, సులభతరంగా సేవలు పొందేలా అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. అందులో భాగంగా యూఐడీఏఐ మరో ఊరట కలిగించే ప్రకటన చేసింది. అదేంటంటే..ఏదైనా చెల్లుబాటు అవుతుందిఆధార్ కార్డును ఫోన్‌లో చూపించడం, ఈ-ఆధార్, ఆధార్ లెటర్, ఆధార్ పీవీసీ కార్డ్, ఆధార్ వెబ్ సైట్ లేదా యాప్‌లో డిజిటల్ కార్డులన్నీ చెల్లుబాటు అవుతాయని యూఐడీఏఐ స్పష్టం చేసింది. కొంతమంది ఇవి చెల్లవని, కేవలం ఫిజికల్ కాపీ మాత్రమే చెల్లుబాటు అవుతుందని చెబుతున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై యూఐడీఏఐకు ఫిర్యాదులు అందటంతో.. ప్రజలకు భారీ ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఫిజికల్ ఆధార్ లేని సమయంలో ఈ-ఆధార్, యాప్‌ల్లో డిజిటల్ ఆధార్, పీవీసీ కార్డు వంటివన్నీ చెల్లుతాయని, ధృవీకరణ కోసం వాటిని ఉపయోగించవచ్చని తెలిపింది. ప్రజలు సులభతరంగా ఆధార్‌ను ఉపయోగించుకునేలా చేయడంలో భాగంగా ఈ ప్రకటన జారీ చేసింది. ఇటీవల డిజిటల్‌గా ఆధార్ సేవలు అందించేందుకు యూఐడీఏఐ అనేక నిర్ణయాలు తీసుకుంటుంది. జనవరిలో ఆధార్ యాప్‌ను కొత్తగా లాంచ్ చేసింది. దీని వల్ల ఆధార్ డిజిటల్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. అంటే ఎక్కడైనా ధృవీకరణ కోసం ఆధార్ అవసరమైనప్పుడు ఫిజికల్ కాపీ అందించాల్సిన అవసరం ఉండదు. ఈ యాప్ ద్వారానే డిజిటల్ కాపీని చూపించి వెరిఫికేషన్ చేసుకోవచ్చు.కొత్త సేవలుఇక ఆధార్ యాప్‌లో అనేక కొత్త ఫీచర్లను తీసుకొచ్చింది. మొబైల్ నెంబర్, అడ్రస్ లాంటివి సులువుగా అప్డేట్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. ఇప్పటివరకు మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలంటే ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇక నుంచి మొబైల్ యాప్ ద్వారా సెకన్లలోనే చేసుకోవచ్చు. ఇక అడ్రస్ అప్డేట్ చేసుకోవాలన్నా పని సలువుగా మారింది. గతంలో తరహాలో ప్రతీ పనికి ఆధార్ సెంటర్‌కు వెళ్లి క్యూలో నిల్చోవాల్సిన పని ఉండదు. ఆధార్ పేరుతో వచ్చిన ఈ యాప్‌లోనే అన్నీ సేవలు పొందవచ్చు. ఈ యాప్‌కు డౌన్ లోడ్స్ కూడా పెరుగుతున్నాయి.

# లేప్రసి ఇంటింటి సర్వేలో ఆశా యూనియన్

# ఐ. యన్. టి. యు. సి. అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైముద




వరంగల్. ప్రతినిధి మర్చి 26( వార్త నిర్భయం) ఈ నెల 23 నుండి వరుసగా 14 రోజులు హన్మకొండ జిల్లాలో ఇంటింటికి లేప్రసి కేసులను గుర్తించుటకు సర్వే నిర్వహిస్తున్నట్టు జిల్లా లేప్రసి అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు తెలిపారు. ప్రతి అర్బన్ హెల్త్ సెంటర్ లు ప్రతి గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఆశా కార్యకర్తల చేత ఈ సర్వే జిల్లాలో నిర్వహిస్తున్నట్టు జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సందేల శ్రీనివాస్ తెలిపారు. ఎవరికైనా శరీరం పై స్పర్శ లేని తెల్లని ఎర్రని రంగులో మచ్చలు వుంటే మీ ఇంటికి వచ్చే మా ఆశా కార్యకర్తకు ఆ వివరాలు తెలిపినట్లయితే వారు డాక్టర్లకు చూపించి వ్యాధికి సంబంధించిన మచ్చలు అయితే ఉచిత చికిత్స ఇంటికి ఇస్తారు అని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మైముద మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న ధర్నాలు సమ్మెలు నిలిపివేసి ఆశా లు తమ విధులకు హాజరుకావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశాల పట్ల సానుకూలంగా ఉందని ఆశలను గుర్తించి న్యాయం చేస్తుందని తెలిసి కూడా కొన్ని సంఘాలు ఆశా వర్కర్లను పక్కదోవ పట్టించడానికి చూస్తున్నారు అలాంటి మాయమాటలు నమ్మవద్దని పిలుపునిచ్చారు యల్. సి. డి. సి.సర్వే కార్యక్రమంలో శ్రీనివాస్ తో పాటు యాచ్. ఏ. శివ .ఎ.యన్.యం.సంధ్య, ఆశా కార్యకర్తల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైముద, జకీరా, రాణి మరియు ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ 2026 హాజ్ యాత్రికులకు టికా కార్యక్రమం.





వరంగల్.ప్రతినిధి మర్చి 26(వార్త నిర్భయం) తెలంగాణ రాష్ట్ర హజ్ 2026 యాత్రికులు ప్రభుత్వం రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో టికా. వ్యాక్సినేషన్ క్యాప్ కార్యక్రమంలో నిర్వహించారు.వరంగల్ లోని ఐ. యం. ఏ. హాల్ లో తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఖుస్రో పాషా అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పయ్య డీఎంహెచ్వో హనుమకొండ. జ్ఞానేశ్వర్ జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి హన్మకొండ. పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కాజీపేట్ దర్గా పీఠాధిపతి సయ్యద్ ఖుస్రో పాషా మాట్లాడుతూ మానం జివిత ఒక సారి హాజ్ చెస్తాము మాన హాజ్ ఆదెవుని సందేశం ప్రకారం చెయాటానికి మాన ఆరోగ్యం బాగుండాలని అందుకే ఈ కార్యక్రమం మాని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాణ సిద్ధిఖ్. ముహమ్మద్ అబ్దుల్ ఖుద్దుస్. అబ్దుల్ ఖహర్. తదితరులు ఉన్నారు.... ఈ సందర్భంగా డాక్టర్ అనీస్ సిద్ధిఖ్ మాట్లాడుతూ హాజ్ 2026 యాత్రికులకు ఈ నెల 28.29.తెదిలలొ ఇస్లామీయా కళాశాల లొ శిక్షణ తరగతులు నిర్వహించబడుతుందని తెలిపారు.

# వీరికి జీవితాంతం రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం..

# కేంద్ర ప్రభుత్వం ఎగిరి గంతేసే వార్త.. ఎవరెవరికి అంటే..?

కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే న్యూస్ అందించింది. ప్రస్తుతం రైళ్లల్లో దివ్యాంగులు, విద్యార్థులకు టికెట్లపై రాయితీ సౌకర్యం అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఇక ప్రజాప్రతినిధులకు కూడా రైళ్లల్లో ప్రత్యేక రిజర్వేషన్ వంటి సదుపాయాలు ఉంటాయి. ఈ క్రమంలో కేంద్రం వారికి ఉచిత రైల్వే ప్రయాణాన్ని ప్రకటించింది.కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శౌర్య పురస్కార గ్రహీతలకు తీపికబురు అందించింది. ఈ పురస్కారం పొందిన సైనికులను గౌరవించడంలో భాగంగా కీలక ప్రకటన చేసింది. ఇక నుంచి పురస్కార గ్రహీతలకు జీవితాంతం ఉచిత రైలు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వారి కుటుంబాలకు కూడా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దేశ రక్షణ కోసం పనిచేసే సైనికులను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం అమల్లోకి తెచ్చినట్లు తెలిపింది. ఈ మేరకు నిబంధనలను నోటిఫై చేయగా.. ఎవరెవరికి వర్తిస్తుందనేది కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది. రైళ్లల్లో జీవితాంతం ఉచిత ప్రయాణంశౌర్య పురస్కార గ్రహీతలందరూ జీవితాంతం దేశంలో ఎక్కడనుంచి ఎక్కడికైనా ఉచితంగా రైళ్లల్లో ప్రయాణం చేయవచ్చు. ఇక పురస్కార గ్రహీత మరణిస్తే జీవిత భాగస్వామికి వర్తిస్తుంది. ఒకవేళ జీవిత భాగస్వామి మరో పెళ్లి చేసుకుంటే ఉచిత ప్రయాణం వర్తించదు. ఇక పెళ్లి కాని సైనికుడికి మరణాంతరం పురస్కారం లభిస్తే.. తల్లిదండ్రులతో పాటు వారితో పాటు తోడుగా వచ్చే ఒక వ్యక్తికి ఉచిత రైలు ప్రయాణం అందుతుంది. ఫస్ట్ క్లాస్, సెకండ్ ఏసీ, ఏసీ చైర్ కార్ కోచ్‌లలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. సైనికుల కుటుంబాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు, వారికి సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. తక్షణమే ఇది అమల్లోకి రానుంది. దీని వల్ల చాలామంది లబ్ది పొందనున్నారని, సైనికుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపింది. రైల్వే రిక్రూట్‌మెంట్లలో ప్రత్యేక రిజర్వేషన్గతంలో అగ్నివీర్లు, పౌర జీవితంలోకి మారి సేవలందిస్తున్న సైనిక సిబ్బందికి పదవీ విరమణ తర్వాత వృత్తి అవకాశాలను మెరుగుపర్చేందుకు రైల్వేశాఖ సహకారం అందిస్తోంది. అందులో భాగంగా రైల్వేలోని ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన పెంచుతోంది. పదవీ విరమణ చేసిన సిబ్బందికి సహాయపడటానికి, వారికి మద్దతుగా నిలబడటానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. మాజీ అగ్నివీర్లు, సైనికులకు ఉపాధి కల్పించేందుకు లెవల్ 2, అంతకంటే పై స్థాయి పోస్టుల్లో 10 శాతం, లెవల్ 1 పోస్టుల్లో 20 శాతం రిజర్వేషన్లను రైల్వేశాఖ కల్పిస్తోంది. 2024,2025లో మాజీ సైనికుల కోసం 14,788 ఖాళీలను రైల్వేశాఖ భర్తీ చేసింది. లెవల్-1లో 6848, లెవల్ 2లో 8303 పోస్టులు ఉన్నాయి. రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఈ నియామకాలను చేపడుతున్నాయి. కాగా సైన్యంలో అత్యంత ప్రతిభ కనబర్చినవారికి, ధైర్యసాహసాలను ప్రదర్శించినవాకికి వీర చక్ర, మహావీర చక్ర, వీర చక్ర, అశోక చక్ర, కీర్తి చక్ర, శౌర్య చక్ర లాంటివి పురస్కారాలను కేంద్రం ప్రదానం చేస్తూ ఉంటుంది.

# మానవజన్మ అద్భుతమైంది విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**




సూర్యాపేట బ్యూరో మార్చి 26 వార్త నిర్భయం

సూర్యాపేట:మానవజన్మ అద్భుతమైందని విద్యార్థిని, విద్యార్థులు జీవితాన్ని వృథా చేసుకోవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో గురువారం ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేపటి పౌరుల నిర్మాణం వ్యాఖ్యాత, భారతదేశ ప్రఖ్యాత వక్త, శ్రీ వేణు కళ్యాణ్ ప్రత్యేక కార్యక్ర మానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దని జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి పెట్టి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్ని ఎలా తీర్చిదిద్దాలి, తల్లి దండ్రులకు ఎలా మార్గ నిర్దేశం చేయాలి, ఉపాధ్యా యులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ ద్వారా వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్, ఈద ప్రవీణ్, బైరు శైలేందర్ గౌడ్, ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.